కథ

''రాత్రి నేను వచ్చేసరికి లేట్ అవుతుంది. నా కోసం ఎదురుచూడకు. భోంచేసి పడుకో'' ఆఫీసుకు బయల్దేరుతూ అన్నాడు ప్రసాద్.

మౌనంగా అతని వెనుకే పోర్టికో దాకా వచ్చింది రోహిణి.

''నా టేబుల్‌మీద ఫైల్ మర్చిపోయాను. త్వరగా తెచ్చివ్వు'' కారెక్కబోతూ వెనక్కి తిరిగి అన్నాడు ప్రసాద్.

రోహిణి గబగబా లోపలికి వెళ్లి తెచ్చిచ్చింది.

ఫైల్ అందుకుంటూ యధాలాపంగా భార్యవైపు చూశాడు ప్రసాద్.

# మేడుంటే మేడా కాదు..

ప్రసాద్‌కి ఎందుకో చిరాకేసింది. విసురుగా కారెక్కి కూర్చున్నాడు. ఏసి కారు చల్లదనాన్ని పరచినా మనసులో మాత్రం ఉక్కపోస్తున్నట్టుగా ఏదో అనీజినెస్.

ఆలోచనలు భార్యమీదకి మళ్లాయి.

రోహిణి ఎందుకలా వుంటుంది? తనకేం తక్కువని? పెద్ద రాజభవనం లాంటి ఇల్లు, బీరువాల నిండా చీరలు, నగలు, లాకర్లనిండా డబ్బు, ఖరీదైన కార్లు, కాలు కిందపెట్టనక్కరలేని హంగులు...సౌకర్యాలు...!

ఇన్ని అమర్చినా ఎప్పుడూ ఎందుకలా నిర్వికారంగా, నిర్లిప్తంగా వుంటుంది ఏదో పోగొట్టుకున్నట్లు? కావాల్సినదేదో పొందలేనట్టుగా!

ఇన్ని అమర్చినా తృప్తిలేదా? అసలేం కావాలి ఈ ఆడవాళ్ళకి? నగలు, చీరలు, లేకపోతే వాటి కోసం ఏడుపు. అవన్నీ అమర్చితే అనుభవించడం చాతకాక ఇక దేనికోసమో వెంపర్లాట. ఏదో లేదని మొహం మాడ్చుకోవడం.

ఇంటినిండా నౌకర్లు, చాకర్లు, అష్ట ఐశ్వర్యాలు... ఏ లోటూ లేకుండా అన్నీ ఏర్పరిస్తే రోహిణికి సంతోషంగా ఎందుకుండదు?

పోనీ తనకేమైనా దురలవాట్లు వున్నాయా? సెకండ్ సెటప్ వుందా? తాగి తందనాలాడతాడా? ఏ వ్యసనాలు న్నాయని రోహిణి అలా దిగులుగా, దీనంగా వుండడం?

కారాగడంతో అతని ఆలోచనలకి ఫుల్‌స్టాప్ పడింది. ఆఫీసులో అడుగుపెడ్తూనే అన్నీ మరచిపోయాడు ప్రసాద్.

★★★

''నేను అర్జంటుగా వూరు వెళ్లాలి రోహిణీ'' ఇంటికి వస్తూనే హడావుడిగా బట్టలు సర్దుకుంటూ అన్నాడు ప్రసాద్.

టైము చూసింది రోహిణి. పదకొండు కావస్తోంది. ఇలా అర్ధరాత్రి, అపరాత్రి అని లేకుండా హడావుడి ప్రయాణాలు తనకి అలవాటే కదా అని సన్నగా నిట్టూర్చింది.

''భోంచేశారా?'' అడిగింది భర్త దగ్గరగా వస్తూ.

''ఆ'' అన్నాడు సూట్‌కేస్ మూసి లాక్ చేస్తూ.

తర్వాత రోహిణి ఏం మాట్లాడలేదు. నిర్వికారంగా చూస్తూ నిలబడింది.

''నేను తిరిగి రావడానికి పది రోజులు పడుతుందేమో. డబ్బు అవసరమైతే బేంక్ నుండి డ్రా చేసుకో. ఇదిగో చెక్‌బుక్'' చెక్‌బుక్ టేబుల్‌మీద పెడ్తూ అన్నాడు ప్రసాద్.

రోహిణి దానివైపు నిరాసక్తంగా చూసింది.

''వస్తాను. ఫ్లైట్ టైమవుతోంది'' ప్రసాద్ హడావుడిగా కారెక్కాడు.

వాకిట్లో నిలబడివున్న రోహిణిని తల తిప్పి కూడా చూడలేదతను.

''డ్రైవర్..ఎక్కువ టైమ్‌లేదు. పది నిముషాల్లో మనం ఎయిర్‌పోర్ట్‌లో ఉండాలి'' ఏదో ఫైల్ చూస్తూనే డ్రైవర్‌ని హెచ్చరించాడు.

డ్రైవర్ వినయంగా తలూపుతూ కారు వేగాన్ని పెంచాడు.

''ఈ కాంట్రాక్టు తనకే వచ్చిందంటే ఇక జీవితంలో వెనక్కి తిరిగి చూడాల్సిన అవసరమే వుండదు'' ఫైల్ తిరగేస్తూ అనుకున్నాడు ప్రసాద్.

''పిల్లల్ని చక్కగా చదివించాలి. వాళ్ల పెళ్లిళ్ళు ఎవరూ కనీ వినీ ఎరుగనంత గ్రాండ్‌గా చేయాలి'' ఫైల్ మూస్తూ తనలో తనే అనుకున్నాడు.

కారు పది నిముషాలకంటే ముందుగానే ఎయిర్‌పోర్టుకి చేరింది.

కారు ఆగీ ఆగడంతోనే పరుగులాంటి నడకతో లోపలికి అడుగుపెట్టాడు ప్రసాద్. అప్పటికే మైక్ లోంచి లాస్ట్ అనౌన్స్‌మెంట్ వస్తోంది.

ఐదు నిముషాల్లో సెక్యూరిటీ చెకప్‌లన్నీ ముగించుకుని ఫ్లైట్‌లోకి అడుగుపెట్టాడు.

''హమ్మయ్య! ఎలాగైతేనేం ఫ్లైట్ కాచ్ చేయగలిగాను'' సీట్లో వెనక్కి వాలి కూర్చుని హాయిగా ఊపిరి పీలుస్తూ అనుకున్నాడు.

''ఈ ఉరుకులు, పరుగులు ఎవరికోసం? రోహిణిని, పిల్లల్ని సుఖపెట్టాలనేగా. తన కష్టాన్ని అర్ధం చేసుకోదు. పైగా ఏదో పోగొట్టుకున్నదానిలా దిగులుగా, అదోలా వుంటుంది ఎప్పుడూ? దేనికీ లోటులేని సంసారం. రోహిణి ఎంత సంతోషంగా ఉండాల్సింది. ఎందుకలా నిర్వికారంగా వుంటుంది?'' బొమ్మరిల్లుల్లా కనబడుతున్న ఇళ్లను కిటికీలోంచి చూస్తూ ఆలోచనలో పడ్డాడు ప్రసాద్.

అంతలోనే అతని ఆలోచనలు తన వర్క్ మీదకు మళ్లాయి. మర్నాటి తన కాంట్రాక్ట్ గురించి, దాని బడ్జెట్ గురించి మనసులోనే ఓ ప్రణాళికను సిద్ధం చేసుకున్నాడు.

అవునూ... తను వెళ్తున్నది మద్రాసే కదా. అనిత వాళ్ళు ఇప్పుడుంటున్నది అక్కడే కదా!

ప్రసాద్‌కి ఒక్కసారిగా సంతోషం ముంచుకొచ్చింది. మనసంతా ఏదో తెలియని ఉల్లాసంతో నిండిపోయింది అనిత గుర్తుకు రాగానే.

ఎంత అల్లరి, ఎంత చిలిపితనం, మరెంతో మంచితనం. 'అమ్మాయంటే ఇలా వుండాలి' అని ముచ్చటపడేలా వుండేది.

లేగదూడలా చెంగుచెంగున పరుగులు తీసే అనిత ఇప్పుడెలా వుందో? రేపు పనవగానే అనిత వాళ్ళింటికి వెళ్లాలి. సడెన్‌గా వచ్చిన తనని చూసి ఎంత ఆశ్చర్యపోతుందో, మరెంత సంతోషిస్తుందో?

అనిత ఆనందం తలచుకుని హాయిగా నవ్వుకున్నాడు ప్రసాద్.

★★★

''చిన్నాన్నా నువ్వా? వాట్ ఏ సర్‌ప్రైజ్'' ఆశ్చర్యానందాలతో ప్రసాద్ రెండు చేతులూ పట్టుకుని ఊపేస్తూ అంది అనిత.

అనిత ఆనందం చూసి ప్రసాద్ నవ్వుకున్నాడు.

''ఎలా వున్నావురా? నువ్వు, నీ శ్రీవారు, నీ స్వీట్ హోమ్ వగైరా...'' అనిత తలమీద సున్నితంగా తడుతూ అడిగాడు.

అనిత నవ్వేసింది.

''లోపలకు రా చిన్నాన్నా చూద్దువుగానీ'' చెయ్యి పట్టుకుని మరీ లోపలకు తీసుకువచ్చింది.

'ఆడపిల్లలు ఎంతలో ఎదిగిపోతారు' అనితను చూస్తూ ఆశ్చర్యంగా అనుకున్నాడు ప్రసాద్.

తన పెళ్లినాటికి అనితకి ఏడెనిమిదేళ్ళు వయసుంటుందేమో? పెళ్లిలో ఆ అమ్మాయి చేస్తున్న హడావుడికి, అల్లరికి తన దృష్టి ఆ పిల్లమీద పడింది. పెళ్లి జరుగుతున్నంతసేపూ అనితని గమనిస్తూనే ఉన్నాడు తను. రోహిణి పక్కన చేరి తనవైపు ఇంతింత కళ్లతో ఆసక్తిగా చూసింది. తలచుకుంటే ఇప్పటికీ నవ్వొస్తుంది.

ఆ తర్వాత తన ఫ్రెండ్ అయిపోయింది. కొత్త పెళ్లికొడుకైన తనకీ, రోహిణికి మధ్య రాయబారిలా పనిచేసేది. పెద్ద పెద్ద కళ్లని అటూ ఇటూ తిప్పుకుంటూ ఎన్నో కబుర్లు చెప్పేది. అనిత మీద ప్రత్యేకమైన అభి



అంటూ లోపలికి వెళ్ళబోయింది.

"ఇప్పుడొద్దమ్మా అనూ. ఒకేసారి భోజనం చేస్తాలే..."

అనిత వచ్చి ప్రసాద్ పక్కనే కూర్చుంది.

"చెప్పు చిన్నాన్నా ఏంటి కబుర్లు? పిన్ని ఎలా వుంది?"

"మీ పిన్నికేం బాగానే వుంది. నువ్వేంటి అలాగే సన్నగా వున్నావు. కాస్తయినా ఒళ్ళు చేయలేదు" అని తవైపు చూస్తూ అన్నాడు ప్రసాద్.

అనిత కళ్ళల్లో మునుపటంత ఉత్సాహం, కళ లోపించినట్టుగా తోచింది ప్రసాద్‌కి.

"పెళ్లయితే లావెక్కాలన్న రూలేమైనా వుందా చిన్నాన్నా? అన్నట్లు పిన్నిని కూడా తీసుకు రావాల్సింది. చూసి చాలారోజులైంది."

"హడావుడిగా బయలుదేరాను. లేకపోతే తీసుకు వచ్చేవాడినే" ఒక్కక్షణం ఆగి తిరిగి అడిగాడు "పాపేది? ఇంట్లో అలికిడిలేదు."

"పాపని నిన్న సాయంత్రం అమ్మ తనతో తీసుకువెళ్లింది. రేపొస్తుంది. రా చిన్నాన్నా. భోంచేస్తూ మాట్లాడుకుందాం" లేచింది అనిత.

"మీ ఆయన్ని కూడా రానీ. అందరం కలిసి భోజనం చేద్దాం" ప్రసాద్ లేవకుండానే అన్నాడు.

"ఆయనతో పెట్టుకుంటే అయినట్టే. ఆయనగారికి ఒక టైమంటూ లేదు. ఒక్కోసారి భోజనానికి రారు కూడా. ఏ అర్ధరాత్రో వస్తారు" టేబుల్‌మీద ప్లేట్లు సర్దుతూ అంది అనిత.

ప్రసాద్ లేచాడు. చేతులు కడుక్కొచ్చి కుర్చీ లాక్కుని కూర్చున్నాడు.

"మనిద్దరం కలిసి భోజనంచేసి చాలారోజులైంది కదూ చిన్నాన్నా" ప్రసాద్ ప్లేట్లో అన్నం వడిస్తూ అంది అనిత.

"పెళ్లి చేసుకుని వెళ్లిపోయావ్. మళ్లీ కంటికి కనిపిస్తేగా నువ్వు?" అన్నం కలుపుకుంటూ అన్నాడు ప్రసాద్.

"అన్యాయం. నేను మీ వూరొచ్చిన రెండు సార్లూ నువ్వులేవు" అనిత మూతి ముడుచుకుంది.

"నిజమే. నువ్వొచ్చిన రెండుసార్లూ నేను ఊళ్లో లేను" ప్రసాద్ గుర్తొచ్చినట్టుగా అన్నాడు.

అనిత ఇదివరకులా లొడలొడా వాగడంలేదని గమనించాడు ప్రసాద్. ఆడపిల్లలంతే కాబోలు. పెళ్ళయితే మారిపోతారు. లేని గాంభీర్యాన్ని తెచ్చుకుంటారు.

"గుర్తుందా అనూ? నేనందించే మెసేజ్‌లన్నీ నువ్వు మీ పిన్నికి అందించేదానివి. అదీ ఎవరూ చూడకుండా" అన్నాడు ప్రసాద్ నవ్వుతూ.

అనిత నవ్వింది.

"నాకెప్పుడూ గుర్తొస్తూనే వుంటాయి. ఏ చీకూ చింతా లేని రోజులవి కదూ చిన్నాన్నా?" ప్రసాద్‌కి



మానం అప్పుడే ఏర్పడింది తనకి. అనితలాంటి ఆడపిల్ల తనకి పుడితే బావుండునని తను ఎప్పుడూ రోహిణితో అంటూ వుండేవాడు కూడా.

రోహిణికి అక్కయ్య కూతురు అనిత. పిన్ని పిన్ని అంటూ రోహిణిని క్షణం కూడా వదిలేది కాదు. స్కూలుకి సెలవులు ఇవ్వడ ఆలస్యం తమ వూరు పరుగెత్తుకొచ్చేది. అదంతా ి మొన్న జరిగినట్టే వుండేది. ఎంతలో ఎంత ఎది యింది రోహిణి.

"చిన్నాన్నా! ఏంటి అలా నిలబడిపో ావు?" రోహిణి కుదిపి మరీ అడిగింది.

ప్రసాద్ ఆలోచనల్లోంచి తేరుకుంట చుట్టూ చూశాడు. హాల్లో పరచి వున్న ఖరీదైన తి ే, ఫర్నిచర్, గోడకున్న నిర్మల్ పెయింటింగ్స్ ఇం ని ఐశ్వర్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

"ఊ...బాగానే సంపాదిస్తున్నాడులా ంది మీ ఆయన" కూర్చుని చుట్టూ చూస్తూ అన్నా

అనిత నవ్వి "కాఫీ తెస్తానుండు ాన్నా"

## విశారద

మంచినీళ్ళు అందిస్తూ అంది అనిత.

"ఇప్పుడు మాత్రం మనకు చీకూచింతా ఏమున్నాయని? ఇంత డబ్బు, ఇన్ని హంగులు, ఇంత హోదా ఎంతమందికి వుంటాయి?" ప్రసాద్ భోజనం ముగించి లేచాడు.

అనిత అతనివైపు చూసి ఏదో అనబోయి అంతలోనే విరమించుకుంది.

పైకి దారితీస్తూ "రా చిన్నాన్నా పైన గదిలో కూర్చుందువుగానీ" అంది.

పైన గది ఇంకా అందంగా వుంది.

అడుగడుగునా కాస్ట్లీ డెకరేషన్స్. వెల్వెట్ ని ఫోంబెడ్, గోడలకి నిలువెత్తు అద్దాలు, ఖరీదైన కర్టెన్లు, అందమైన పెయింటింగ్స్.

"ఎంత నీట్‌గా, డీసెంట్‌గా వుంచావురా మీ ఇంటిని" మెచ్చుకోలుగా అన్నాడు ప్రసాద్.

"పగలంతా చేసేదేం వుంది చిన్నాన్నా. సర్దిందే సర్దుతూ వుంటాను" అంది అనిత అతని పక్కన కూర్చుంటూ.

"బాప్‌రే...పదకొండు కావస్తోంది. మీ ఆయనేం డమ్మా ఇంకా రాడు" ఎడం చేతికున్న రిస్ట్‌వాచ్ వైపు చూస్తూ అడిగాడు ప్రసాద్.

"ఆయనంతేలే చిన్నాన్నా. ఎప్పుడూ ఏవో మీటింగులు, పార్టీలు..." అనిత చిన్నగా నవ్వింది.

ఆ నవ్వులో జీవం లేనట్టు పేలవంగా వుంది.

ప్రసాద్ ఇంకేదో అడగబోయేంతలో మళ్లీ అనితే అంది.

"మా పెళ్లి ఫోటోలో నువ్వొక చోట భలేగా వున్నావు చిన్నాన్నా. చూపించనా?" అంటూ అనిత బీరువా తలుపులు తెరిచింది.

ప్రసాద్ కళ్ళు జిగేల్‌మన్నాయి. బీరువా నిండా అనేక రకాల పట్టుచీరలు, షాపులో అమర్చినట్టున్న నగల బాక్సులు. తను అనుకున్న దానికంటే అనిత పొజిషన్ చాలా బాగున్నందుకు ప్రసాద్ ఎంతో సంతోషించాడు. సంబరపడ్డాడు.

"నాకు నిన్ను చూస్తే చాలా ఆనందంగా వుందే అనూ" అన్నాడు మనస్ఫూర్తిగా.

"ఎందుకు చిన్నాన్నా?"

"నీ ఐశ్వర్యం చూసి."

అనిత అదోలా నవ్వింది.

ఆ నవ్వులో జీవంలేదని మళ్లీ అనిపించిందతనికి. అయితే ఆ క్షణంలో దాన్నంతగా పట్టించుకోలేదు.

"బీరువా నిండా చీరలు, నగలు మీ ఆయన నిన్ను కోరి చేసుకున్నందుకు బాగానే చూసుకుంటున్నాడన్నమాట" ప్రసాద్ సంతృప్తిగా అన్నాడు.

"చీరలు, నగలు కొనిస్తే బాగా చూసుకుంటున్నట్టేనా?" ఎటో చూస్తూ అంది అనిత.

"అంతేగా మరి!" అర్థం కానట్టు అన్నాడు ప్రసాద్.

"మనిషికి కావాల్సింది ఆస్తి, అంతస్తేనా చిన్నాన్నా ఇంకేమీ అక్కర్లేదా?" అనిత మనసులో ఏదో ఆర్తి.

ప్రసాద్ సమాధానం చెప్పలేకపోయాడు.

రోహిణి గుర్తొచ్చింది. ఆమె కూడా ఇదే మాటని ఏదో సందర్భంలో అన్నట్టు గుర్తు.

రెండు క్షణాలు మౌనంగా దొర్లిపోయాయి.

ప్రసాద్ ఆల్బం చూడడం ముగించి అనిత చేతికిచ్చాడు.

"వెళ్లాక మీ పిన్నికి చెబుతాను మీ ఇంటి గురించి, నీ గురించి" ప్రసాద్ అనితవైపు ఆప్యాయంగా చూస్తూ అన్నాడు.

"ఏమని చెబుతావు?" అనిత మాటల్లో నిర్లిప్తత తొంగి చూసింది.

రోహిణిలో కూడా ఇదే నిర్లిప్తత. ఆశ్చర్యంగా చూశాడు అనితవైపు. ఆ నిర్లిప్తతకి కారణం ఏమిటో అతనా క్షణంలో ఆలోచించలేదు.

"నువ్వు చాలా ఆనందంగా వున్నావని, సిరిసంపదలతో తులతూగుతున్నావనీ చెబుతాను" ప్రసాద్ నవ్వుతూ అన్నాడు.

అనిత క్షణంసేపు తదేకంగా అతనివైపు చూసింది.

"నేను ఆనందంగా వున్నానా? అదేమో నాకు తెలియదుగానీ నేనీ డబ్బు, నగలతోనే కాపురం చేస్తున్నాను చిన్నాన్నా" అనిత కళ్లనిండా నీళ్లు.

ప్రసాద్‌కి అనిత చెబుతున్నదేమిటో అర్థం కాలేదు.

ఆందోళనగా ఆమెవైపు చూశాడు. అతనేదో అడగబోయేంతలో అనిత గబగబా అక్కడి నుండి వెళ్లిపోయింది.

అనిత మాటల్లోని అంతరార్థం ఎంత ఆలోచించినా ప్రసాద్‌కి అర్థం కాలేదు. ఆమె ఎందుకో బాధ పడుతోందని మాత్రం అర్థమైంది.

"ఏమై వుంటుంది? అనిత ఎందుకు బాధపడుతోంది?" ఆలోచిస్తూ బాల్కనీలోకి వచ్చి నిలబడ్డాడు.

పౌర్ణమి రోజులు కాబోలు వెన్నెల విరగకాస్తోంది.

వెన్నెల్లో పరిసరాలు అద్భుతంగా వున్నాయి.

అతనికో విషయం చప్పున గుర్తొచ్చింది. 'వెన్నెల రాత్రి అందాన్ని, చల్లదనాన్ని ఇలా తీరిగ్గా ఆస్వాదించి చాలారోజులైందని'.

ఏ రాత్రికో ఇంటికి రావడం, అలసిపోయి నిద్రపోవడం రొటీన్ అయిపోయింది.

దీర్ఘంగా నిట్టూరుస్తూ కిందకి చూశాడు.

ఔట్‌హౌస్ ముందు ఆరు బయట చాపమీద కూర్చుని వాచ్‌మెన్, అతని భార్య కాబోలు కబుర్లు చెప్పుకుంటూ భోంచేస్తున్నారు.

డైనింగ్ టేబుల్ లేదు, ఖరీదైన డిన్నర్ ప్లేట్లు లేవు. పదిరకాల డిషెస్‌లేవు. వాళ్ళ మొహాల్లో స్పష్టంగా కనబడుతున్న ఏదో సంతృప్తి. ముఖ్యంగా వాచ్‌మెన్ భార్య కళ్లల్లో ఏదో వెలుగు, మరేదో ప్రశాంతత.

ఒకరికొకరు కొసరి కొసరి వడ్డించుకుంటున్నారు. నవ్వుకుంటూ తింటున్నారు.

ప్రసాద్‌కి ఆ దృశ్యం చాలా అందంగా, అపురూపంగా కనబడింది. అలాగే చూస్తూ వుండిపోయాడు వాళ్లవైపు.

కొద్దిసేపటి క్రితం అనిత అన్న మాటలు అతని మనసులో మెరుపులా మెరిశాయి.

"నేనీ డబ్బు, నగలతోనే కాపురం చేస్తున్నాను చిన్నాన్నా!"

ప్రసాద్ మనసులో ఏదో ఫ్లాష్‌లా వెలిగింది.

అనిత అన్న ఆ రెండు మాటల్లో ఎంత అర్థం ఇమిడి వుంది.

"ఇన్ని రోజుల నుండీ పేర్చుకున్న సిద్ధాంతాల్ని ఛిద్రం చేస్తూ, నమ్మకాల తెరలన్నింటినీ ఛిన్నాభిన్నం చేస్తూ, అంతఃకరణపు వివేకాన్ని ఛర్నాకోలుతో ఝుళిపించి మేల్కొలిపిన ఆ రెండు మాటలు...

తనలో ఏవో ప్రశ్నలని, ఆలోచనల్ని రేపుతున్నాయి.

జీవితానికి అర్థం ఏమిటి? అసలు జీవితానికి కావలసిందేమిటి?

మెల్లమెల్లగా ఏదో అర్థమవుతున్నట్లుగానే వుంది.

"జీవితం అనే చిత్రాన్ని మన అనుభూతులకు అనుగుణంగా మలచుకుంటే అదో సజీవ కళాఖండమవుతుంది" పెళ్లయిన కొత్తల్లో రోహిణి అన్న మాటలు గుర్తొచ్చాయి.


రోహిణి కళ్లల్లో అనుక్షణం కదలాడే నిర్లిప్తతకీ, ఆవేదనకి అర్థం ఇప్పుడు స్పష్టంగా తెలుస్తోంది.

ఒకసారి రోహిణి బర్త్‌డేకి డైమండ్ రింగ్ ప్రజెంట్ చేస్తే ఆమె ఏమంది?

"ఇది కాదు నాకు కావలసింది. మీరు ఈరోజన్నా తీరిక చేసుకుని కనీసం గంటైనా నాతో గడపడం నాకు సంతోషాన్నిస్తుంది"

అప్పుడా మాటలు తనకి సిల్లీగా తోచాయి.

"అంతగా బైటికి వెళ్లాలనుకుంటే మీ ఫ్రెండ్స్‌తో వెళ్ళు. నాకు టైమ్‌లేదు"



అనేశాడు తేలిగ్గా.

అప్పుడు రోహిణి చూసిన చూపు... అవును ఇప్పుడు గుర్తొస్తోంది.

''ఇల్లంటే ఏ అర్ధరాత్రో వచ్చి పడుకునే హోటల్ రూమ్ కాదని, ఇల్లంటే రెండు గుండెలు కలిపి కట్టుకున్న గూడని'' తనతో చాలాసార్లు అంది రోహిణి.


రోజుకి గంటైనా తనతో లీజర్‌గా గడపమని ఎన్నోసార్లు కోరింది.

''ఎలా వీలవుతుంది?'' అని విసుక్కునేవాడు తను. అందుకే కాబోలు ఇప్పుడు అడగడం మానేసింది.

అనుక్షణం డబ్బు సంపాదనలో పడి తన విలువైనదేదో పోగొట్టుకుంటున్నాడు. డబ్బే పూర్తి ఆనందాన్ని ఇవ్వదు. అది ఇవ్వలేని ఆనందం ఇంకేదో వుంది.

ఎవరికి వారు విడివిడిగా భోజనం చేయడం కాదు. కలసి భోజనం చేయడంలోనే ఏదో వుంది. అర్ధరాత్రి పన్నెండింటికి అలసిపోయి ఇంటికొచ్చినా భార్యతో నాలుగు మాటలైనా ఆప్యాయంగా మాట్లాడడంలో ఏదోవుంది. భార్యకి ఒంట్లో బాగుండకపోతే డబ్బిచ్చి డాక్టర్ దగ్గరకి వెళ్లమనడం కాదు, తనే స్వయంగా డాక్టర్ దగ్గరకి తీసుకెళ్లడంలో ఏదో వుంది.

ఒక వర్షం రాత్రి కుటుంబంతో సరదా కబుర్లు, ఒక వెన్నెల రాత్రి భార్యతో మురిపాల ముచ్చట్లు, పిల్లలతో ఆటలు, వీటన్నింటిలోనూ ఏదో వుంది.




ఇన్నాళ్ళు తనకి అర్థం కానిది, డబ్బుతో కొనలేనిది మనసుకి పూర్తి సంతృప్తినిచ్చేది, జీవితానికో కళనిచ్చేది, జీవితానికీ- జీవనానికీ మధ్యగల వ్యత్యాసాన్ని విప్పి చెప్పేది, బ్రతుకుమీద అనురక్తిని పెంచేది...

అదే... అదే... ఆప్యాయత, ఆప్యాయతతో కలసి బ్రతకడం.

ఇన్నాళ్ళూ ఇంత చిన్న విషయం తనకెందుకు అర్థం కాలేదు?

ఎక్కడుంది లోపం? తన అవుట్‌లుక్‌లోనా?

వైశాఖ మాసపు రాత్రి నిశ్శబ్దంగా విచ్చుకున్న పువ్వులా ప్రసాద్ మనసులో మౌనంగా కళ్ళు తెరిచిన ఓ వాస్తవం.

గుండెలో కొత్త ఉత్సాహమేదో చోటు చేసుకుంటున్న సవ్వడి.

కార్లూ, మేడలు నిజమైన ఐశ్వర్యాలు కావని, రవ్వంత ఆప్యాయతని మించిన ఐశ్వర్యం ఇంకేదీలేదని ఎదురుగా వున్న దృశ్యం స్పష్టంగా విప్పి చెబుతోంది.

ప్రసాద్ అలాగే కళ్లార్పకుండా చూస్తున్నాడు ఆ జంటని.

నిండుగా కదిలే మేఘం వర్షించడానికి ఒక్క గాలి తెమ్మెర చాలు.

కళ్ల ముందున్న తెరలు తొలగడానికి ఒక్క చిన్న సంఘటన చాలు.

ఇన్నాళ్ళూ ఎండమావుల వెంట పరుగులు తీసి ఎన్నో అనుభూతులనూ, ఎంతో జీవితాన్ని మిస్ అయ్యాడు తను. ఇకపై అలా జరుగదు.

ఎవరో కవి అన్నట్టు 'మేడంటే మేడా కాదు, గూడంటే గూడూ కాదు. పదిలంగా అల్లుకున్న పొదరిల్లు మాది' అనిపించాలి ఎవరికైనా!

అసలైన ఆనందం అంటే ఏమిటో కనుగొన్న తత్వవేత్తలా, గుండె నిండిన సంతృప్తితో అక్కడి నుండి వెనక్కి తిరిగి లోపలికి నడిచాడు ప్రసాద్.

★

ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం

ముత్యాల సరాలు

# కలిమి కన్న ప్రేమ మిన్న

కాలపరిభ్రమణంలో ప్రాపంచిక జీవిత విలువలు పరిపరి విధాల పరిణామం చెంది చిట్టచివరకు నట్టనడిబజార్న పడి వికృతంగా విలయతాండవం చేస్తున్నాయి. దైవప్రసాదితమైన కలిమికి కొలువుచేస్తూ దైవాన్ని విస్మరిస్తున్నాడు నేటి మానవుడు. సంపన్నులకు విలువ, సంపన్న సాంఘిక వర్గాలకు విలువ, సంపన్న దేశాలకు విలువ. పేదల పట్ల మాత్రం పేలవంగా తేలిపోయే మొసలి కన్నీటి మాటల మూటలు. లేమి గలవారిని ప్రేమగా చూస్తే కలిమి కరిగిపోతుందని భయం.

యేసుక్రీస్తు జీవించిన రోజుల్లో ధనికుడైన యువకుడొకడు ఆయన్ని అడిగాడట, స్వామీ, స్వర్గానికి వెళ్లాలంటే చేయవలసిన సత్కార్యాలేవిటని. దైవాజ్ఞలను పాటించమన్నాడాయన. ఏ ఆజ్ఞలు? యువకుడి ప్రశ్న. అందుకు యేసు జవాబు : నరహత్య చేయరాదు. వ్యభిచరించరాదు. దొంగతనం చేయరాదు. దొంగ సాక్ష్యం చెప్పరాదు. తల్లిదండ్రులను గౌరవించాలి. నిన్ను నువ్వు ప్రేమించుకున్నంతగా ఇతరులను ప్రేమించాలి. "ఇవన్నీ చేస్తున్నాను ప్రభూ. ఇంకా ఏమైనా"... ప్రేమించడమంటే ఏమిటో విప్పిచెప్పాడు: నీవు పరిపూర్ణ స్థాయి సాధించాలంటే, నీకున్న ఆస్తి అమ్మి బీదలకు పంచి, నీవు నన్ను వెంబడించు". కొండల బండలు క్రిందకు దొర్లగా, గుండెలు పిండిన రక్తస్రావం. చిన్నబుచ్చుకున్న చిన్నవాడు విచారంతో వెనుదిరిగాడు.

ఈ ఉదంతంలో యేసుక్రీస్తు బోధల సారాంశం సంపూర్ణంగా సాక్షాత్కరిస్తుంది. నిన్ను నీవు ఎలా ప్రేమించుకుంటావో నీ చుట్టూ ఉన్నవారిని అలా ప్రేమించు. స్వనీతిని, సంపదను కాదు, దైవాన్ని దైవాజ్ఞలను అనుసరించు, కలిమిని కాదు, దాన్ని కలిగించిన వాణ్ణి పూజించు. ఎన్నో ఇలాంటి ప్రబోధాలున్న గ్రంథం ఒకటుంది. పేరు "ప్రేమ, సంతోషం, సమాధానం", 306 పేజీలు. యేసుక్రీస్తును గురించి తెలుసుకోవాలంటే మాకు వ్రాయండి. ఆయన జీవిత చరిత్ర, ప్రబోధాలు, వాటిపై వ్యాఖ్యలు ఉన్న ఆ పుస్తకాన్ని ఉచితంగా పంపిస్తాం.

నిరీక్షణ

ఇదీ అడ్రస్

పోస్టుబాక్సు నం. 608, విశాఖపట్నం - 530 013, ఆంధ్రప్రదేశ్

ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం ఉచితం